ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 02.07.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో జపాన్ ప్రధాన మంత్రి సనాయ్ తకైచీతో వార్షిక శిఖరాగ్ర స్థాయి చర్చలు జరుపుతారు.
2. సామాజిక భద్రత కోడ్ 2020 అమలులో భాగంగా EPF పథకం 1952 స్థానంలో కొత్త ఉద్యోగుల భవిష్య నిధి పథకం 2026 అమలులోకి వచ్చింది.
3. రాగల 2 రోజుల్లో కర్ణాటక, గుజరాత్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్రలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.
4. ఫిఫా ప్రపంచ కప్‌లో భాగంగా బెల్జియం, సెనెగల్‌ను 3-2 తేడాతో ఓడించి , రౌండ్ ఆఫ్ 16కు అర్హత సాధించింది.

---------------------------

**DAY JAPAN PM VISIT**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో జపాన్ ప్రధాన మంత్రి సనాయ్ తకైచీతో వార్షిక శిఖరాగ్ర స్థాయి చర్చలు జరుపుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారానికి సంబంధించిన అన్ని అంశాలను పరస్పరం ఆసక్తి ఉన్న ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై అభిప్రాయాలు పంచుకుంటారు. మోదీ, తకైచీ మధ్య చర్చల అనంతరం పలు అవగాహనా ఒప్పందాలు కుదిరే అవకాశం ఉందని భావిస్తున్నారు. జపాన్ ప్రధాన మంత్రి మూడు రోజుల పర్యటన నిమిత్తం నిన్న సాయంత్రం న్యూఢిల్లీ చేరుకున్నారు. తకైచీ భారత్ లో మొదటిసారి అధికారిక పర్యటన జరుపుతున్నారు. భారత్-జపాన్ మధ్య ఉన్న ప్రత్యేక వ్యూహాత్మక, గ్లోబల్ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఈ పర్యటన ఒక ముఖ్యమైన అడుగు అని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇరు దేశాల సంబంధాలలో ఆర్థిక భద్రత ఒక కీలకమైన

అంశంగా ఉందని ఆకాశవాణి ప్రతినిధి తెలియజేశారు. ఇటీవల, ఫ్రాన్స్‌లో జరిగిన G7 శిఖరాగ్ర సదస్సులో నరేంద్ర మోదీ జపాన్ ప్రధానితో సంభాషించారు. అంతకుముందు గత ఏడాది నవంబర్‌లో జోహాన్నెస్‌బర్గ్‌లో జరిగిన G20 సదస్సు సందర్భంగా కూడా ఇరు దేశాల నేతలు భేటీ అయ్యారు. ఇరుదేశాల భాగస్వామ్య వ్యూహాత్మక ప్రణాళికను ముందుకు నడిపించడంలో ఈ వార్షిక శిఖరాగ్ర సదస్సు అత్యంత కీలకమైంది.

**NSD**

## EPF SCHEME 2026-NOTIFIED

సామాజిక భద్రత కోడ్ 2020 అమలులో భాగంగా , కేంద్ర ప్రభుత్వం పాత EPF పథకం 1952 స్థానంలో కొత్త 'ఉద్యోగుల భవిష్య నిధి పథకం , 2026 అమలులోకి వచ్చింది . ఈ కొత్త పథకం గత నెల 29వ తేదీన గెజెట్‌లో ప్రచురితమవడంతో అధికారికంగా అమలులోకి వచ్చింది. డిజిటల్ నిబంధనల అమలును బలోపేతం చేయడం , పరిపాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచడం, ఖాతాల పోర్టబిలిటీని పెంచడం , ప్రావిడెంట్ ఫండ్ నిర్మాణాన్ని కొత్త కార్మిక చట్టాలకు అనుగుణంగా మార్చడం ఈ కొత్త పథకం ముఖ్య ఉద్దేశం. కొత్త పథకం ప్రకారం , ఉద్యోగి, యాజమాన్యం చెల్లించాల్సిన తప్పనిసరి EPF వాటాలో ఎలాంటి మార్పు లేదు. ఇరుపక్షాలు తమ వేతనంలో **12 శాతం** చొప్పున సహకారాన్ని కొనసాగిస్తారు. కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన కొన్ని నిర్దిష్ట సంస్థలకు మాత్రం ప్రస్తుతమున్న **10 శాతం** రేటు వర్తిస్తుంది. వైద్య చికిత్స, విద్య, వివాహం, గృహ నిర్మాణం , ఇతర నిర్దిష్ట అవసరాల కోసం సభ్యులు తమ నిధులను విత్‌డ్రా చేసుకునే నిబంధనలను ఈ పథకం నవీకరించింది. అయితే , ఇది కనీస బ్యాలెన్స్ నిర్వహణ, ఇతర నిర్దేశిత షరతులకు లోబడి ఉంటుంది.

**NSD**

## PRADHAN-WB MEETING

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ న్యూఢిల్లీలో పశ్చిమ బెంగాల్ ఉన్నత , సాంకేతిక విద్యాశాఖ మంత్రి జగన్నాథ్ ఛటోపాధ్యాయ , పాఠశాల విద్యాశాఖ మంత్రి దీపక్ బార్మన్ తో చర్చలు జరిపారు. రాష్ట్రంలో కేంద్ర విద్యాశాఖ అమలు చేస్తున్న వివిధ పథకాల విస్తరణ ,

అమలు నిధుల కేటాయింపులపై ఈ చర్చలు సాగాయని విద్యా మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ పథకాలలో సమగ్ర శిక్ష కార్యక్రమం, ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ , ప్రధాన మంత్రి పోషణ్ శక్తి నిర్మాణ్ వంటివి ఉన్నాయి. ఈ సమావేశంలో , ప్రస్తుతం పిఎం శ్రీ పాఠశాలల నెట్‌వర్క్ లేని బ్లాకులకు, అలాగే పట్టణ స్థానిక సంస్థలకు కూడా ఈ పథకాన్ని విస్తరించాలని నిర్ణయించారు.

రాష్ట్రంలో జాతీయ విద్యా విధానం 2020ని సమర్థవంతంగా అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తుందని ధర్మేంద్ర ప్రధాన్ ఇద్దరు మంత్రులకు హామీ ఇచ్చినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. NEP విజన్‌కు అనుగుణంగా, రాష్ట్రంలోని విద్యా రంగాన్ని పునరుద్ధరించడానికి కేంద్ర విద్యాశాఖ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

**NSD**

## NADDA DENGUE MEETING

భవిష్యత్తులో డెంగ్యూ కేసులు పెరిగే అవకాశాలను ముందుగానే అంచనా వేసి , వాటిని ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు, మున్సిపల్ సంస్థలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా చెప్పారు. నిన్న ఢిల్లీలో డెంగ్యూ నివారణ సన్నద్ధతపై జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావే శంలో మాట్లాడుతూ నడ్డా.... అవగాహన, నివారణ చర్యలలో వార్డు కమిషనర్లు, ప్రజాప్రతినిధులు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లను భాగస్వాములను చేయాలని రాష్ట్రాలను కోరారు. దేశ వ్యాప్తంగా, ముఖ్యంగా ఢిల్లీ పరిధిలో ఉన్న జాతీయ డెంగ్యూ పరిస్థితి , తీసుకుంటున్న ముందస్తు నివారణ చర్యల గురించి ఈ సమావేశంలో ఆరోగ్య మంత్రికి అధికారులు వివరంగా తెలియజేశారు.

**NSD**

## DELHI-WINTER MASTER PLAN

ఢిల్లీలో ప్రతి ఏటా శీతాకాలంలో వచ్చే వాయు కాలుష్యాన్ని అరికట్టడానికి ఢిల్లీ ప్రభుత్వం ఒక శాశ్వత వింటర్ పొల్యూషన్ మాస్టర్ ప్లాన్ ను ఖరారు చేసింది. ఇది ప్రతి సంవత్సరం నవంబర్

1 నుండి ఫిబ్రవరి 28 వరకు అమలులో ఉంటుంది. ముఖ్యమంత్రి రేఖా గుప్తా మాట్లాడుతూ... ఈ కొత్త విధానం ప్రస్తుతం ఉన్న కాలుష్య నియంత్రణ చర్యలన్నింటినీ ఒకే నియమావళి కిందకు తీసుకువస్తుందని, దీనివల్ల ప్రతి శీతాకాలంలో విడివిడిగా ఉత్తర్వులు జారీ చేయాల్సిన అవసరం లేకుండా సకాలంలో నిబంధనలు అమలు చేయడానికి వీలవుతుందని తెలిపారు.

**NSD**

**US & IRAN - DOHA TALKS**

మధ్యవర్తి ద్వారా ఇరాన్ - అమెరికా మధ్య జరుగుతున్న పరోక్ష చర్చలు నిన్న దోహాలో ముగిశాయి. ఈనెల 9వ తేదీన జరగనున్న ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ అంత్యక్రియల అనంతరం చర్చలను కొనసాగించేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయ ని ఖతార్ ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ మీడియాతో మాట్లాడుతూ.... దోహా చర్చలు పురోగమిస్తున్నాయని , ఇప్పటికే సాంకేతిక స్థాయి చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. తదుపరి దశ చర్చలు ఇరాన్ అణు కార్యక్రమంపై దృష్టి సారిస్తాయని, ఇటీవలి అమెరికా సైనిక చర్య తర్వాత తాము ఈ చర్చలు జరుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. 14-అంశాల అవగాహన ఒప్పందం అమలుపైనే ప్రధానంగా చర్చలు సాగాయని ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెం ఘరీబాబాది తెలిపారు.

**NSD**

**REV. IMD-WEATHER**

రానున్న రెండు రోజుల్లో నైరుతి రుతుపవనాలు ఢిల్లీ , హర్యానా, చండీగఢ్, పంజాబ్, ఉత్తర అరేబియా సముద్రం , గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ అంతటా విస్తరించే అవకాశం ఉంద ని భారత వాతావరణ శాఖ తెలిపింది. అలాగే , రాగల 2 రోజుల్లో కర్ణాటక , గుజరాత్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్రలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తా యని వాతావరణ శాఖ పేర్కొంది. మరోవైపు ఛత్తీస్‌గఢ్ , హిమాచల్ ప్రదేశ్ , మధ్యప్రదేశ్, ఒడిశా, సౌరాష్ట్ర, కచ్, ఉత్తరాఖండ్, విదర్భ ప్రాంతాలలో రాబోయే మూడు రోజుల పాటు ఇటువంటి వాతావరణ పరిస్థితులే కొనసాగే అవకాశం ఉందని తెలిపింది.

**NSD**

**REV. FIFA WORLD CUP**

ఫిఫా ప్రపంచ కప్‌లో భాగంగా బెల్జియం, సెనెగల్‌ను 3-2 తేడాతో ఓడించింది. ఈ విజయంతో బెల్జియం రౌండ్ ఆఫ్ 16కు అర్హత సాధించిం ది. మరో మ్యాచ్‌లో అమెరికా రౌండ్ ఆఫ్ 32లో బోస్నియా - హెర్జెగోవినాను 2-0 తేడాతో ఓడించి రౌండ్ ఆఫ్ 16కు దూసుకెళ్లింది. రౌండ్ ఆఫ్ 16లో అమెరికా జట్టు బెల్జియంతో తలపడనుంది. నిన్న రాత్రి అట్లాంటాలో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 2-1 తేడాతో డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోను ఓడించింది. ఈ నెల 6న జరిగే రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు మెక్సికోతో తలపడు తుంది. మెక్సికో సిటీలో జరిగిన మరో రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌లో మెక్సికో 2-0 తేడాతో ఈక్వడార్‌ను ఓడించి రౌండ్ ఆఫ్ 16కు చేరుకుంది.

**NSD**

**SHAILESH : SAPNA DP I**

**02.07.2026**

**DAY JAPAN PM VISIT**

Prime Minister Narendra Modi will hold Annual Summit level Talks with his Japanese counterpart Sanae Takaichi in New Delhi today. The Summit will provide an opportunity for both sides to review and strengthen the full spectrum of bilateral cooperation as well as exchange views on regional and global issues of mutual interest. Several MoUs are expected to be exchanged following the talks between Prime Minister Modi and Prime Minister Takaichi.

Earlier today, Prime Minister Takaichi was accorded a ceremonial welcome at the forecourt of Rashtrapati Bhavan. Prime Minister Narendra Modi was also present on the occasion.

The Japanese Prime Minister arrived in New Delhi last evening on a three day visit to India. This is the first official visit of Prime Minister Takaichi to India. External Affairs Ministry said, the visit marks an important step in taking forward the Special Strategic and Global Partnership between India and Japan. Our Correspondent reports that the India-Japan relationship is marked by frequent high-level political engagement. Most recently, Prime Minister Narendra Modi interacted with the Japanese Prime Minister during the G7 Summit in France. The two leaders had earlier met on the sidelines of the G20 Summit in

Johannesburg in November last year. The Annual Summit remains the flagship platform driving the strategic agenda of the partnership.
Economic Security has emerged as a key pillar of the relationship. During the 1st Economic Security Dialogue held in Tokyo in November 2024, the two sides identified five sectors as priority sectors for strategic collaboration. These are semiconductors, critical minerals, pharmaceuticals, clean energy and information and communication technology.

**Suparna/Pallavi/1058 hrs**

**TRIPTI MP-I 02.07.2026**
**EPF SCHEME 2026-NOTIFIED**

The Central government notified the Employees' Provident Fund (EPF) Scheme, 2026, replacing EPF Scheme, 1952, as part of the implementation of Code on Social Security, 2020. The new scheme came into effect on 29th of the last month, with its publication in the Gazette. The new scheme is aimed to strengthen digital compliance, improve administrative efficiency, enhance portability of accounts, and bring the provident fund framework in line with the new labour codes. Under the new scheme, the mandatory EPF contribution remains unchanged at 12 per cent of wages each from the employee and employer, while the existing 10 per cent rate will continue to apply to notified establishments by the central government. The Scheme also updates rules for partial withdrawals, allowing members to access funds for medical treatment, education, marriage, housing, and other specified needs, subject to maintaining a minimum balance and other prescribed conditions. The scheme also laid strong emphasis on electronic filings, online claims, e-passbooks, and Universal Account Number linkage to improve transparency and make provident fund management more efficient.
**<<>> SAKLEN/0728**

**TRIPTI MP-I 02.07.2026**
**NADDA DENGUE MEETING**

Health Minister Jagat Prakash Nadda chaired a high level review meeting on dengue preparedness in Delhi yesterday. Addressing the

meeting, the Health Minister emphasized that the state and municipal bodies be ready to proactively anticipate and prepare for any potential upsurge by clearly demonstrating their readiness. He called upon states to actively engage Ward Commissioners, elected representatives, and Resident Welfare Associations (RWAs) in awareness and prevention efforts.
The Health Minister was briefed on the national dengue scenario and the preparedness measures undertaken across the country, with special emphasis on the National Capital.
**CB/ AKSHIT/ 1926**

**TRIPTI MP-II 02.07.2026**
**REV. FIFA WORLD CUP**

In the FIFA World Cup, Belgium staged a stunning comeback to beat Senegal 3-2 after extra time Round of 32 and qualify for the Round of 16. Youri Tielemans scored a 125th-minute penalty to seal a dramatic 3-2 victory and extend Belgium's unbeaten run to 17 matches.

**Co-hosts US registered their first win in the knockout round after 2002 this morning. They defeated Bosnia and Herzegovina 2-nil in the Round of 32 to advance into the round of 16, wherein they will take on Belgium.**

Last night, England defeated the Democratic Republic of the Congo 2-1 in Atlanta, with Harry Kane scoring twice in the final 15 minutes. England will face co-hosts Mexico in the Round of 16 on July 6.

In another Round 32 clash Mexico beat Ecuador 2-0 in Mexico City to reach the Round of 16. France defeated Sweden 3-0 in New York, while Norway edged Ivory Coast 2-1 in Texas to book their place in the last 16.
**<<>> MAYUR/NET/0745**

**TRIPTI MP-I 02.07.2026**
**REV. IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has said, during next two days, the Southwest Monsoon is likely to advance over Delhi, Haryana, Chandigarh, Punjab, North Arabian Sea, Gujarat, Madhya Pradesh, Uttar Pradesh, and Rajasthan. The met department has also forecast heavy to

very heavy rainfall over Coastal Karnataka, Gujarat, Konkan, Goa and Madhya Maharashtra during the next 2 days. While in Chhattisgarh, Himachal Pradesh, Madhya Pradesh, Odisha, Saurashtra, Kutch, Uttarakhand and Vidarbha are expected to witness similar weather conditions during the next three days. Bihar, Interior Karnataka, Jammu and Kashmir, Ladakh, Jharkhand, Kerala, Mahe, Telangana, Uttar Pradesh and parts of the North Eastern region will have heavy rainfall conditions till Saturday.

Meanwhile, the National Capital woke up to refreshing showers this morning, as rainfall lashed several parts of the city, bringing much-needed relief from the sweltering heat to the residents of the city.

**SAKLEN/0745**

**TRIPTI MP-I 02.07.2026**
**PRADHAN-WB MEETING**

Union Education Minister, Dharmendra Pradhan held detailed discussions in New Delhi with the Minister for Higher and Technical Education, of West Bengal, Jagannath Chattopadhyay, and the Minister for School Education, of West Bengal, Dipak Barman. The Education Ministry said that the discussions focused on the implementation, expansion and fund allocation of various schemes being implemented by the Union Education Ministry in the State. The schemes include Samagra Shiksha programme, Pradhan Mantri Uchchatar Shiksha Abhiyan, and Pradhan Mantri Poshan Shakti Nirman. During the meeting it was also decided to expand the network of PM SHRI Schools to blocks that are currently not covered, as well as to urban local bodies.
The Ministry said that during the discussions Mr Pradhan assured both the Ministers that the Central Government would extend all necessary support for the effective implementation of the National Education Policy (NEP) 2020 in the State. He said that the Ministry was committed to the revival of the education sector in the State, aligning with the vision of NEP.

**SAKLEN/0747**

**TRIPTI MP-I**
**02.07.2026**

**DELHI-WINTER MASTER PLAN**

The Delhi Government has notified a permanent Winter Pollution Master Plan to curb seasonal air pollution in the National Capital that will remain in force every year from 1st November to 28th February.

Chief Minister Rekha Gupta has said, the new framework consolidates existing pollution-control measures into a single set of rules, ensuring timely implementation without issuing separate orders every winter. The notification incorporates the revised GRAP guidelines of the Commission for Air Quality Management and directions of the Supreme Court.

Under the new rules, vehicles without a valid Pollution Under Control certificate will not be supplied fuel at petrol pumps, CNG and LPG stations across Delhi throughout the year. From 1st November to 31st January, entry of non-Delhi registered vehicles below BS-VI emission standards will also be prohibited, with exemptions for CNG and electric vehicles, ambulances, fire services and other essential vehicles. The government has also announced that parking charges at authorised parking facilities will be doubled from 1st November to 28th February, while 50 per cent of employees in government and private offices will work from home from 1st November to 31st January. Office timings will also be staggered to reduce peak-hour traffic congestion.

Demolition work and open dust-generating construction activities will remain prohibited from 1st November to 31st January, except for essential public infrastructure projects. Large commercial buildings and major construction sites will be required to install anti-smog guns or mist systems, while strict action will be taken against open burning of waste, with institutions and Resident Welfare Associations also being held accountable. Chief Minister Rekha Gupta said keeping Delhi clean and healthy requires the participation of every citizen and added that the permanent framework will strengthen enforcement and improve preparedness against winter pollution.

**<><>SUPARNA/ARZOO/0717**

**TRIPTI MP-II 02.07.2026**

**US & IRAN - DOHA TALKS**

The indirect talks between Iran and the US through mediator concluded in Doha yesterday. According to a statement by the Qatari government, both sides agreed to continue discussions after the funeral

ceremonies for Iran's former Supreme Leader, Ali Khamenei on 9th of this month.

Talking to media, US Vice President JD Vance said the Doha negotiations were progressing well, with technical-level discussions already underway. He said the next phase would focus on Iran's nuclear programme and added that the talks were being held from a position of strength after recent US military action.

Iran's Deputy Foreign Minister Kazem Gharibabadi said, the talks focused on the implementation of a 14-point Memorandum of Understanding (MoU). Iran and Qatar also discussed using part of Iran's frozen 6 billion US dollar in assets. According to Gharibabadi, the funds will be used to purchase essential goods needed by Iran through an agreed mechanism. Qatar said the next round of talks will be held as soon as possible after the funeral ceremonies.

The discussions also touched on tensions in the Strait of Hormuz, where Iran recently insisted that ships follow routes approved by its forces. The issue remains a major point of disagreement with the United States and Gulf countries.

US President Donald Trump said talks on Iran's nuclear programme were progressing well and repeated that Iran would not be allowed to develop a nuclear weapon. Iranian officials, however, said they did not hold direct talks with US representatives, with all communication taking place through Qatari and Pakistani mediators.

**MAYUR/ANI/NET/ 0654**